ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

- 119 మందికిగానూ 112 మంది హాజరు

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్ కర్నూల్ రూరల్, మే 25: జిల్లా కేంద్రంలోని బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ బదావత్ సంతోష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 119 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 112 మంది మాత్రమే హాజరై పరీక్షలు రాశారని ఆయన తెలిపారు.

కలెక్టర్ గెస్ట్ హౌస్ ఆవరణలో పాము కలకలం

పామును పట్టుకొని బంధించిన స్నేక్ క్యాచర్ వంశీ

నాగర్ కర్నూల్ రూరల్, మే 25: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ విశ్రాంతి భవనం ఆవరణలో, ఆదివారం ఆరు అడుగుల జెర్రీ పోతు పాము కనిపించడంతో, ఆవరణంలోని సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్థానికులు స్నేక్ క్యాచర్ వంశీకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అతడు అక్కడికి చేరుకొని రెస్క్యూ చేసి పామును పట్టుకొని తన సంచిలో బంధించాడు. అనంతరం దానిని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వదిలిపెడతానని చెప్పారు.

బైపాస్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

చార కొండ, మే 25: కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మర్రిపల్లి–చార కొండ వరకు చేపట్టిన బైపాస్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బైపాస్ నిర్మాణంలో 29 మందికి చెందిన ఇండ్లను అధికారులు ఏ లాంటి ప్రత్యామ్నాయం చూపకుండానే కూల్చేశారని చెప్పారు. మూడు నెలలు కావస్తున్న నేటి వరకు బాధితుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

అపూర్వ సమ్మేళనం

నాగర్ కర్నూల్ రూరల్, మే 25: మండలంలోని తూడుకుర్తి గ్రామం జెడ్పీ హైస్కూల్లో ఆదివారం 1987–88లో పదోతరగతి చదివిన విద్యార్థుల బ్యాచ్ కలిసి ఆప్యాయంగా పలకరించుకొని గత స్మృతులను నెమరు వేసుకొన్నారు. అనంతరం తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించడమే గాక, నాటి తరగతి గదిలో ఉపాధ్యాయులతో పాటు కూర్చొని ప్రశ్నలడిగించుకోవడం, విద్యార్థులుగా వీరు సమాధాలు చెప్పడంతో చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు బుచ్చారెడ్డి, హన్మంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, రాములు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక

సివిల్ ర్యాంకర్ యశ్వంత్‌కు సన్మానం

వెల్దండ: మే 25: మండల పరిధిలోని పోచమ్మగడ్డతండాకు చెందిన సివిల్‌ర్యాంకర్ యశ్వంత్ నాయక్‌కు మండలంలోని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల ర్యాంకు సాధించిన యశ్వంత్ వెల్దండకు మొదటి సారిగా రావడంతో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డితో పాటు సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, బచ్చురామకృష్ణ, సంజీవ్‌కుమార్ ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు రషీద్, ఎర్రశ్రీను, ఎండీ ఆలీ, రమేశ్, భరత్, శ్రీను నాయక్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కోడేరు, మే 25: మండలంలోని జనుంపల్లికి చెందిన సొప్పరి వెంకటస్వామి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ ఆదివారం జనుంపల్లిలో మృతుడి ఇంటికి వెళ్లి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. రామకృష్ణ, కృష్ణ, స్వామి పాల్గొన్నారు.

కరెంట్ కటకట

- చినుకులు పడ్డా.. గాలి వీచినా అంతే
- వానొస్తే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేత
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



కోడేరు విద్యుత్ సబ్‌స్టేషన్

కోడేరు, మే 25: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు విద్యుత్ సరఫరా అంతరాయంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక వైపు మండుటెండలు మరో వైపు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చిన్నపాటి గాలి వీచినా చినుకులు పడినా కరెంట్ పోతుంది. ప్రజలకు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరాలో కోతవిధిస్తున్నారు. దీంతో ప్రజలు రాత్రి వేళల్లో దోమలతో అల్లాడుతున్నారు. కంటిమీద కునుకు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోడేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కొంత కాలంగా ఆ విద్యుత్ కోతను విధిస్తున్నారు. చిన్నపాటి గాలివానకు కొమ్మలు ఊగినా తీగలు తెగిపోతున్నాయని విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీంతో సమస్య ఎక్కడా తలెత్తిందో తెలుసుకోవడానికి సమయం పడుతుందని సబ్ డివిజన్‌స్థాయి అధికారులు పేర్కొంటున్నారు. సమాచారం లేకుండా రోజుకు మూడు నాలుగు గంటలు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తుండటంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సరఫరాలో హెచ్చు తగ్గులు

మండల కేంద్రంలోని వివిధ కాలనీలకు సరఫరా చేస్తున్న విద్యుత్ హెచ్చు తగ్గులు ఉన్నాయని ఓ కాలనీకి టూ ఫేజ్ సరఫరా ఉంటే మరో కాలనీకి త్రి ఫేజ్ సరఫరా చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేళాపాళా లేకుండా ఇష్టారాజ్యంగా సరఫరా నిలిపి వేస్తుండటంతో ఇళ్లలో బోర్లు గృహోపకరణాలు పని చేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులతో ఇటీవల టీవీలు, ఫ్యాన్‌లు, కూలర్‌లు ఇతర వస్తువులు కాలిపోయాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వెంటనే పునరుద్ధరిస్తాం

వారం రోజులుగా గాలులు వేగంగా వీస్తుండటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉండి ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నారు. లైన్‌మేన్ ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటున్నారు. ఇన్‌కమింగ్ పైనుంచే బంద్ అవుతున్నదని వెంటనే మేము సిబ్బందిని సమాచారం అందిస్తున్నాం. వెంటనే లైన్ క్లియర్ చేపిస్తున్నాం. ట్రాన్స్‌ఫార్మర్‌లు పని చేయకపోయినా తీగలు తెగిపడి సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే 9440813495 నెంబర్‌కు సంప్రదించాలి.

–ప్రదీప్‌గౌడ్, ఇన్‌చార్జి ఏఈ, కోడేరు

అనురాగ్‌రెడ్డికి ఎస్పీ అభినందన

అభినందిస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్ కర్నూల్ రూరల్, మే 25: ఏప్రిల్ 5న జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ఫలితాలలో, ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విక్రమ్ కుమారుడు అనురాగ్‌రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 80వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఎస్పీ ప్రశంసించి, భవిష్యత్‌లో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నిరుద్యోగ ఎంపిక విధివిధానాలపై సమావేశం

అచ్చంపేటటౌన్, మే 25: తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువత ఎంపిక విధివిధానాలపై సమావేశాన్ని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హాజరై దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువత ఎంపిక విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు వైద్యశిబిరం

తిమ్మాజిపేట, మే 25: మండలంలోని హోలీ షాలేం చర్చి ఆధ్వర్యంలో ఈ నెల 27న చర్చి ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పాస్టర్ శివకుమార్, చైర్మన్ దేవదాసు, ప్రెసిడెంట్ దానం బాల్‌రాజ్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ అనే సంస్థకు చెందిన వైద్యులు ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ, షుగరు, కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా మందులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 3 గంటల వరకు శిబిరం జరుగుతుందని వారు తెలిపారు. ఈ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో మోస్తరు వర్షపాతం నమోదు

కొల్లాపూర్ పట్టణంలోని కురుస్తున్న వర్షం

నాగర్‌కర్నూల్, మే 25: జిల్లాలో శనివారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. జిల్లాలో 75.1మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. చిన్నపాటి ఈదురు గాలలతో కూడిన వర్షం గుంటపాటు కురువడంతో ప్రధాన వీధులు జలమయమయ్యాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై వర్షపునీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు గంటపాటు కురిసిన వర్షానికి కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షానికి మండలంలో 14.2 మిల్లిమీటర్లు, బిజినేపల్లిలో 4.0,ఉప్కొండ 5.4, తిమ్మాజిపేటలో 2.4,తాడూర్ 2.4, వెల్దండ 11.4, చార కొడలో 6.2, వంగూర్‌లో 8.2,కల్వకుర్తి 15.2, తెల్కపల్లిలో 3.8, పెంట్లవెల్లి 1.0 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. సగటున జిల్లా వ్యాప్తంగా 3.8 మిల్లి మీటర్ల వర్షం నమోదైంది.

కొల్లాపూర్‌లో భారీ వర్షం..

కొల్లాపూర్ రూరల్, మే 25 : కొల్లాపూర్‌లో ఆదివారం మధ్యాహ్నం 2:30నుంచి సాయంత్రం 4గంటల వరకు భారీ వర్షం కురిసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంత బజారులోని కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు తడిసిపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంతకు కూరగాయలు కొనడానికి వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు సైతం వర్షానికి ఇబ్బందులు పడ్డారు.

రోడ్డుకిరువైపులా ముళ్ల చెట్లు

తాడూరు, మే 25: మండలంలోని మేడిపూర్‌లో గుండూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి రోజూ గ్రామం నుంచి గుండూరుకు వెళ్లే రోడ్డులో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుంటారు. ముఖ్యంగా రైతులు ఎడ్లబండ్లపై ట్రాక్టర్లపై వెళ్లేటప్పుడు రోడ్డుకిరువైపులా కంపచెట్లు ఉండడంతో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉందని అంటున్నారు. ఎక్కువ వ్యవసాయ పొలాలు ఈ రోడ్డు వైపు ఉన్నాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు.

రోడ్డుకిరువైపులా ఉన్న కంప చెట్లు

నాల్గో రోజుకు చేరిన కార్మికుల సమ్మె

నిరవధిక సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు

నాగర్ కర్నూల్ రూరల్, మే 25 కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్న విషయం తెలిసినదే. ఆదివారం కలెక్టర్ కార్మికులను పిలిచి నెల రోజులలోపు మొత్తం పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారు. ఈ సందర్భంగా కార్మికుల తరుపున పాల్గొన్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కలెక్టర్ స్వయంగా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం, అదేవిధంగా వేతనాలు పెంచుతామని చెప్పడం కార్మికులు సాధించిన విజయమని అన్నారు. కార్యక్రమంలో రిజ్వాన్, నాగమణి, ఎల్లమ్మ, శ్రీదేవి, అలివేల, రేణుక, నాగయ్య, వెంకటేశ్, కర్రెన్న పాల్గొన్నారు

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

తిమ్మాజిపేట, మే 25: మండల కేంద్రంలోని ఈ నెల 22న రాత్రి టీస్టాల్‌లో జరిగిన చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. వివరాలిలా.. ఈ నెల 22న రాత్రి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న టీస్టాల్ తాళాలు విరగొట్టి అందులో ఉన్న సిగరేట్ డబ్బాలను అగంతకులు ఎత్తుకెళ్లారు. దీనిపై మరుసటి రోజు స్టాల్ యజమాని రాజస్తాన్‌కు చెందిన రాంలాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దర్యాప్తులో భాగంగా హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మ, పోలీస్ కానిస్టేబుల్ మల్లేశ్‌కు విచారణ బాధ్యతలు అప్పగించగా, వారు అక్కడ సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా, చోరీ జరిగిన రాత్రి నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు కెమెరాలో గుర్తించారు.

వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా, అందులో ఇద్దరు మైనర్లు, మరో ఇద్దరు మేజర్లు ఉన్నారని, వారు చోరీలో పాల్గొన్నట్లు అంగీకరించారని ఎస్సై తెలిపారు. ఇందులో పాల్గొన్న వారిలో ఒకరు గోపి అఖిల్‌పై గతంలో కేసులున్నట్లు ఎస్సై తెలిపారు. రాజేంద్రనగర్, నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్, మోటార్‌బైక్ చోరీ కేసులలో కేసులు నమోదై, జైల్‌కు వెళ్లినట్లు ఎస్సై తెలిపారు.

గువ్వలోనిపల్లిలో తాగునీటి ఎద్దడి

మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసమైన దృశ్యం

ఉప్పునుంతల, మే 25 : మండలంలోని గువ్వలోనిపల్లిలో వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో నీటి సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేవారు. అయితే వారం రోజుల కిందట మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడంతో మంచినీటి సరఫరా నిలిచి పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గత్యంతరం లేక బోర్లను ఆశ్రయించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాల్లో ఏమాత్రం నీటి సమస్య లేదని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవంగా క్షేత్రస్థాయిలో తాగునీటి కోసం తల్లడిల్లి పోతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత ఏఈ సాయికుమార్‌ను వివరణ కోరగా పైపులైన్ ధ్వంసం చేసిన వ్యక్తితో త్వరగా పూర్తి చేయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

తాడూరు, మే 25: మండల కేంద్రంలోని యంగంపల్లిలో సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేయబడునని మండల వ్యవసాయ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్‌తో వచ్చిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాల్సిందేనని ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకుని వారికి పీఎం కిసాన్ డబ్బులు పడడం, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయన్నారు. రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు వెంట తీసుకుని రావాలని కోరారు.

ఆదమరిస్తే అంతే

కల్వకుర్తి, మే 25: కల్వకుర్తి పట్టణం డిగ్రీ కళాశాలకు వెళ్లే రోడ్డు మలుపు వద్ద ప్రమాదకరంగా మారింది. కోదాడ– జడ్చర్ల ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే రోడ్డు మలుపు వద్ద జాతీయ రహదారి మురుగుకాల్వ పై కప్పు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. చూసుకోకుండా వాహనాలు వస్తే కాల్వలో పడి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. డిగ్రీ కళాశాల రోడ్డులో సివిల్ సప్లయ్ శాఖకు చెందిన గోదాం ఉంది. గోదాంకు బియ్యం లోడ్‌లతో కూడా భారీ వాహనాలు వస్తుంటాయి. మలుపు వద్ద ఏ చిన్న పొరపాటు జరిగినా భారీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు వేయడమే కాకుండా కాల్వపై కప్పు వేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రమాదభరితంగా మలుపు రోడ్డు

ఇండ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు

పొంచి ఉన్న ప్రమాదం

- ఇండ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలు
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

విద్యుత్ తీగలు లాగ కప్పోవడుతో నిరుపయోగంగాఉన్న స్తంభాలు

బిజినేపల్లి, మే 25 : మండలంలోని మమ్మాయిపల్లి గ్రామంలో ఇండ్లపై, వీధుల్లో విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పాత విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరడంతోపాటు తీగలు సైతం చేతికి అందే ఎత్తులో వేలాడుతున్నాయి. ఈ క్రమంలో కొత్త విద్యుత్ స్తంభాలు నాటినా వాటికి తీగలు లాగి కనెక్షన్ ఇవ్వడంలో అధికారులు చాలా రోజులుగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. చేతికి అందే ఎత్తులో వేలాడుతుండడంతో, తీగల సమీపంలోనే చెట్లు సైతం ఉండడంతో వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉన్నది. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈదురుగాలులు వీస్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకోకముందే విద్యుత్ అధికారులు మేల్కొని విద్యుత్ తీగలు సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దకొత్తపల్లి, మే 25: మండలంలోని దేవినేనిపల్లిలో మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి గిరి కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. కష్ట సమయాల్లో కార్యకర్తల కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. అంతకుముందు నిరంజనమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వెల్దండ, మే 25: మండలంలోని కొట్ర చౌరస్తాలో వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగకు హైదరాబాద్‌కు మూగజీవాలను తరలిస్తారన్న సమాచారం మేరకు ముందస్తుగా పోలీసులు వాహనాలను తనిఖీలు చేశారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ వైపు ఆవులను తరలిస్తున్న పలు వాహనాలను పోలీసులు అడ్డుకొని ఆవుల కొనుగోలు పత్రాలు, వాహనాల పత్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, లక్ష్మణ్ ఉన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పెంట్లవెల్లి, మే 25: ఆయిల్ ఫాం సాగు చేసే విధానాలపై రైతులకు అవగాహన శిక్షణ నిర్వహిస్తున్నామని డివిజన్ ఉద్యాన అధికారి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులు ఆయిల్‌ఫాం సాగుచేయదలుచుకున్న రైతులతోపాటు, సాగుచేస్తున్న రైతులకు సోమవారం కొండూరు రైతుల వేదికలో సాగువిధానాలపై కేవీకే పాలెం శాస్త్రవేత్తలతో పాటు, జిల్లా ఉద్యాన అధికారితో అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు బెల్టుల ప్రదానం

వెల్దండ, మే 25: పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలనుకోవడం ఉత్తమ లక్షణమని మాంక్స్ మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షుడు నాగరాజుగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కొట్రలో 45రోజులుగా మాస్టర్ కుమార్ పర్యవేక్షణలో ఉచితంగా శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బెల్టులు ప్రదానం చేశారు. పుట్టిన గడ్డకోసం మాస్టర్ కుమార్ తన స్వగ్రామం కొట్రలో ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. సీఆర్పీ ఆంజనేయులు, అశోక్, నాగేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వేరోస్ విక్టరీ డే

కల్వకుర్తి, మే 25: స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రఘుపతిపేట రామగిరి గుట్టపై స్వేరోస్ విక్టరీ డే నిర్వహించారు. స్వేరోస్ జెండాతోపాటు జాతీయ జెండాలను ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. స్వేరోస్ ఆధ్వర్యంలో 2014 మే 25న మలావత్ పూర్ణ, సాదనాలు ఆనంద్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన రోజును విక్టరీడేగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని స్వేరోస్ నాయకులు తెలిపారు. నాగేశ్, కృష్ణ, శివ, ధర్మరాజు, రాము, శేఖర్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటన

బల్మూరు, మే 25 : మండలంలోని గట్టుతుమ్మెన్‌లో సోమవారం ఉదయం 11గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం శంకుస్థాపన చేస్తారని నాయకులు వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, జిల్లా చైర్మన్లు హాజరవుతారని వారు తెలిపారు.

గుప్త నిధుల కోసం ప్రయత్నం

బల్మూరు, మే 25 : మండలంలోని కొండనాగుల సమీపంలో ఉన్న పెద్ద గుడిబండ నాగలింగేశ్వర ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం ప్రయత్నాలు చేసినట్లు గ్రామస్తులు, భక్తులు తెలిపారు. ఆలయ సమీపంలో నిధులకు సంబంధించిన కెమికల్స్, గడ్డపారలు, పారలు, వివిధ వస్తువులను అక్కడే వదిలి కారులో పరారైనట్లు తెలిపారు. ఇప్పటి ఈ ఆలయంలో చాలా సార్లు గుప్తనిధుల కోసం తవ్వకాలను జరిపినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దుండగులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

రైతులు లేకుండా సదస్సులు నిర్వహించడం దుర్మార్గం

అచ్చంపేట రూరల్, మే 25 : అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని అనంతవరం, మైలారం, అంబగిరి, బల్మూరు గ్రామాల భూ నిర్వాసితులు, రైతులను పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిర్బంధించి అవగాహన సదస్సుతో నిర్వహించడం దుర్మార్గమని అచ్చంపేట సీపీఐ నియోజకవర్గ నాయకులు గోపాల్, మల్లేశ్ విమర్శించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్